## క్లుప్తంగా

### మంత్రిని కలిసిన రేషన్ డీలర్లు



మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న రేషన్ డీలర్లు

టంగుటూరు: టంగుటూరు మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్‌ను మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. రేషన్ డీలర్ల యూనియన్ ప్రతినిధులు సనగర కోటి, జలదంకి సురేష్, ఈ.ప్రభాకర్, ఏవీ సుధాకర్, విజయ్, అనీల్, హనుమయ్య, కల్యాణి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఏసు, నరసింహాసరావు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా అశోక్



సింగరాయకొండ(టంగుటూరు): వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిడసల అశోక్ నియమితులయ్యారు. తనకు పదవి రావడానికి సహకరించిన మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ నియామకంపై పలు క్రిస్టియన్ మైనారిటీ సంస్థలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపాయి.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన



గణేశునిపల్లిలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

వెలిగండ్ల: పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. మండలంలోని కంకణంపాడు, గుడిపాటిపల్లి, గణేశునిపల్లి, రామలింగాపురం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను మంగళవారం పరిశీలించారు. ముఖ్యంగా నిర్మాణంలో ఉన్న కంకణంపాడు, గణేశునిపల్లి పోలింగ్‌బూత్‌లలో పోలింగ్ నిర్వహణకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈయన వెంట తహసీల్దార్ ఎస్ వాసు, ఎన్నికల డీటీ గోపాలుని రమేష్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల దరిచేర్చండి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందచేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వలంటీర్లు, సర్పంచ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను అమలును విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి పథకాలను అందచేయడే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సర్పంచ్‌లు, వలంటీర్లు పాల్గొన్నారు.

### వెల్డింగ్ శివయ్య మృతి

మద్దిపూడి: మండల కేంద్రమైన మద్రిపూడికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గట్టుపల్లి శివరామయ్య తన నివాసంలో మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. శివయ్య మృతి పార్టీకి తీరని లోటని మాజీ సర్పంచ్‌లు ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, గొంటు పెదయోగిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా మద్రిపూడిలో వెల్డింగ్‌తో పాటు ఇంజన్ మెకానిక్‌గా పనిచేశారని చెప్పారు. శివయ్య మృతదేహానికి వైఎస్సార్ సీపీ నేతలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివయ్యకు భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి



పామూరులో నాయకులతో కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్,



పులి రాధాకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్

పామూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలను ఆయన కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలనుసైతం నెరవేర్చుతున్నాడన్నారు. ఎన్నికల హామీలను 99 శాతానికి పైగా అమలు చేసి మాట తప్పని నేతగా నిలిచిపోయారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీని విజయపథకంలో నడిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని పొందని ఇల్లే లేదని, వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

**పార్టీ శ్రేణులతో భేటీ**

ఈ సందర్భంగా పామూరులోని ప్రజాప్రతినిదులు, నాయకులను కలిశారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి నివాసానికి వచ్చి ఆయనతో మాట్లాడారు. అనంతరం ఎంపీపీ గంగసాని లక్ష్మి నివాసానికి వెళ్లి ఎంపీపీకి బొకే అందజేసి మద్దతు కోరారు. అనంతరం పార్టీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాలసాయికిరణ్ నివాసానికి వెళ్లి మాట్లాడారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా, స్వయంకృషి స్వచ్ఛందసంస్థ షేక్.నాయబ్‌రసూల్, ఎంపీటీసీ, కాపుసంఘం నాయకులు ఆకుపాటి వెంకటేష్‌తో, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్.షంషూర్‌తో, పార్టీ మహిళాధ్యక్షురాలు షేక్.జమీలా, ముస్లిం సంక్షేమసంఘం నాయకులతో మాట్లాడారు. మోట్రావులపాడులో జెడ్పీటీసీ మాజీ సభ్యులు, సర్పంచ్ మెడబలిమి గురవయ్య, ఎంపీటీసీ మెడబలిమి ఆదిలక్ష్మమ్మలను కలిసి మద్దతు కోరారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, కనిగిరి, వెలిగండ్ల జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, పీసీపల్లి ఓకేరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, జిల్లా రైతుసంఘ అధ్యక్షులు ఎస్. మోహన్‌రెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, పిల్లి లక్ష్మినారాయణరెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ షేక్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పులి గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కనిగిరి రూరల్: పట్టణంలోని పలువురు నేతలు, ప్రముఖులతో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ మంగళవారం భేటీ అయ్యారు. దివంగత మాజీ కేంద్రమంత్రి పులి వెంకటరెడ్డి కుమారుడు పులి రాధా కృష్ణారెడ్డిని, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్‌ను, బ్రహ్మణ సంఘ మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రారావులతో పాటు మరికొందరు నేతలను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ కలిసి వారి మద్దతును కోరారు. మనమంతా కలిసి పనిచేసి వైస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేసుకుందామని తెలిపారు.



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

# గాంధీ ఆశయ సాధనకు కృషి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్

కనిగిరి రూరల్: గాంధీ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో గాంధీజీ చేసిన పోరాట పటిమను కొనియాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహాత్మునికి ఆశయ సాధనకను గుణంగా పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అడుగులు వేశారని కొనియాడారు. పార్టీలకతీతంగా అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందచేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దేనన్నారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు ఎల్ తిరుపతిరెడ్డి, ఓకేరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జి.బొర్రారెడ్డి, కటికల వెంకటరత్నం,పోతు రమణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసులు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోర్బిళ్ల శ్రీను, పెన్నా ఏడుకొండలు, ముద్దా బాబు, చిట్టి బాబు, ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పామూరు: జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పీసీపల్లిలో గాంధీకి నివాళులర్పిస్తున్న అధికారులు



సింగరాయకొండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి కోరారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పడమటి స్కూల్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గాంధీ జీవిత విషయాలను వివరించారు. ఎంఈఓ శ్రీనివాసులు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి వాసవీ వనితా క్లబ్, వాసవీ క్లబ్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు యేల్చూరి భవాని, వాసవీ క్లబ్ అధ్యక్షుడు బచ్చు కోటేశ్వరరావు, ట్రెజరర్ శ్రీరాం సుశీల, కోటరాము, అచ్చుత సుబ్బారావు, జిల్లా మురళి పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం, పక్కన జడ్పీటీసీ



మందుల కిట్లను పంపిణీచేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు



అంబవరం కొత్తపల్లెలో మెడికల్ కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, వైద్యులు

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని ఏరువారిపల్లిలో ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దమ్ము వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతులుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్య సురక్షా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ఆరోగ్య రక్షణకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. పేదవాడికి నాణ్యమైన, మెరుగైన, ఖరీదైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. వైద్య శిబిరంలో వైద్యులు దాదా షరీఫ్, వెంకటేశ్వర్లు, పి. భాను తేజస్వీ, పి.మాబు సుభాన్‌లు 320 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ముద్దా బాబు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపీడీఓ జేవీటీ మల్లికార్జునరావు, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, వైద్య సిబ్బంది శ్రీవాణి, జిలాని, అంజనాదేవి, అశోక్, రాఘవమ్మ, కళ్యాణి, అమీర్ బాషా, మల్లికార్జున, బాలు శ్రీను, క్రిష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు గ్రామాల్లోకే కార్పొరేట్ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని అంబవరం కొత్తపల్లె సచివాలయంలో మంగళవారం సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల అధ్యతన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి గత ప్రభుత్వాలకు భిన్నంగా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో కార్పొరేట్ వైద్యసేవలను పేదలదరిచేర్చాడన్నారు. డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ మహేష్‌లు 315 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, పీఏస్.బి.తిరుపతయ్య, యం.హరిత, సీహెచ్‌వో ఆవుల మురళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కూటాగుండ్లలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపులో అందించే వైద్య సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు, మెడికల్ అధికారి సందీప్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కూటాగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాల అవరణంలో నిర్వహించారు. శిబిరంలో 250 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ గాలం రామక్రిష్ణ, వైద్యులు సందీప్, డాక్టర్ నిసర్ బేగం, కార్యదర్శి శ్రావణ సంధ్యా, సీహెచ్‌ఓ, కేవీ చెన్నయ్య వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో గురుబ్రహ్మం అంతిమయాత్ర



గురుబ్రహ్మం పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, పార్టీ శ్రేణులు

కనిగిరి రూరల్: డాక్టర్ చప్పరం గురుబ్రహ్మం(80) పార్థివదేహానికి ప్రజాప్రతినిధులు, నేతలు, మంగళవారం సందర్శించి కన్నీటి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, ఇతర నేతలు సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పులి రాధాకృష్ణారెడ్డి, కందుకూరు మెడికల్ ఆఫీసర్ రామ్మోహన్‌రావు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు దరిశి సుబ్రహ్మణ్యం, ఇతర సంఘాల నేతలు నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్ర ర్యాలీ స్థానిక సుగుణావతమ్మ ఆస్పత్రి నుంచి హిందూ శ్మశానవాటిక వరకు సాగింది.

## కుష్టు నివారణపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

సింగరాయకొండ(టంగుటూరు): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ.. కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. ఆస్పత్రి నుంచి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వంశీధర్, వైద్య, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయమే శిరోధార్యం

పామూరు: పార్టీ నిర్ణయం తనకు శిరోధార్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పార్టీ అధిష్టానం నూతనంగా నియమించిన దద్దాల నారాయణతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. కొన్ని పచ్చ పత్రికల్లో, సోషల్ మీడియాలో తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. రానున్న ఎన్నికల్లో పార్టీలోని అందరినీ కలుపుకుపోయి దద్దాల నారాయణకు భారీ మెజారిటీ సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు కలిసి పనిచేయాలన్నారు.

## నేడు ఆసరా చెక్కుల పంపిణీ

గుడ్లూరు: వైఎస్సార్ నాల్గవ విడత ఆసరా చెక్కులు పంపిణీ బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం అశోక్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరై పొదుపు సంఘాల మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తారన్నారు. పొదుపు సంఘాల మహిళలు, వీఓ అధ్యక్షురాళ్లు, సంఘాల లీడర్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉలవపాడు: వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఏపీఎం నవీన్ తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని చెక్కులు అందజేస్తారన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

లింగసముద్రం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు సామాజిక ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీఓ సమీర్‌బాషా తెలిపారు. సామాజిక తనిఖీ అధికారులు ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి చేసిన పనులను, కూలీలను విచారించినట్లు చెప్పారు. గ్రామసభలో విచారణ నివేదికను ప్రజలకు చదివి వినిపిస్తారని చెప్పారు. డ్వామా అధికారి సమక్షంలో విచారణ నివేదిక ఉంటుందని చెప్పారు.

# ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు



విజేతలకు బహుమతులు అందచేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం



జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఆలకూరపాడు జట్టు

కనిగిరి రూరల్: గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యతను, ప్రతిభను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి.సంజీవి అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రశంసా పత్రాలతో పాటు, ప్రోత్సాహక నగదు ఇస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాత, జీ బొర్రారెడ్డి, ఎంఈఓ ఆర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు దేవరాజ్, పి అరుణోధర్, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, నాగూర్ బీ, భారతీ, మన్సూర్, పీడీలు పాల్గొన్నారు.

**విజేతలు వీరే..**

నియోజకవర్గ పరిధిలోని 5 క్రీడా అంశాల్లో జరిగిన పోటీల్లో పలువురు విజేతలుగా నిలిచారు. క్రికెట్ విభాగంలో పురుషులలో పీసీపల్లి మండలం ప్రథమ స్థానంలో నిలవగా, బ్యాడ్మింటన్‌లో పట్టణంలోని పాతూరు సచివాలయ ప్రథమస్థానంలో నిలిచింది. వాలీబాల్ విభాగంలో కనిగిరి ప్రథమస్థానంలో నిలవగా, కబడ్డీ విభాగంలో పీసీపల్లి ప్రథమస్థానం సాధించింది. ఖోఖో బాలుర విభాగంలో కనిగిరి మండలం తక్కెళ్ల పాడు ప్రథమస్థానంలో నిలవగా, ఖోఖో బాలికల విభాగంలో పట్టణంలోని పాలిరెడ్డిబజార్ (9)వ సచివాలయం ప్రథమ స్థానంలో నిలిచినట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ బి.కాశీవిశ్వనాధరెడ్డి తెలిపారు.

**క్రికెట్ విజేత టంగుటూరు-2 జట్టుకు అభినందన**

టంగుటూరు: సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ మ్యాచ్‌లో కసమళ్ల జట్టుపై టంగుటూరు-2 సచివాలయం అరుంధతి నగర్‌కు చెందిన పవర్ హిట్టర్స్ టీం విజయం సాధించింది. కెప్టెన్ ప్రేమ్ కుమార్, వైస్ కెప్టెన్ కార్తీక్ ట్రోఫీ అందుకున్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జట్టును పలువురు అభినందించారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

కందుకూరు: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మద్యం విక్రయాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నెల్లూరు ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ మద్యం షాపుల సూపర్‌వైజర్లతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం విక్రయాల్లో ఎక్కడా తేడా ఉండరాదని, నిబంధనల ప్రకారం దుకాణాలు తెరవాలన్నారు. క్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సూపర్‌వైజర్లు తమ ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పక్వానికి వచ్చిన పొగాకునే రెలచాలి



ఎం.నిడమానూరులో పొగాకు క్యూరింగ్‌ను పరిశీలిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: పూర్తిగా పక్వానికి వచ్చిన పొగాకును మాత్రమే రెలపాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని ఎం. నిడమానూరు గ్రామంలో పొగాకు రైతులకు ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్, టాపింగ్, పంట ఉత్పత్తి నిర్వహణపై రైతులకు ఐటీసీ శాస్త్రవేత్త, క్రాప్ మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు తోటలను, క్యూరింగులను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పచ్చి ఆకులకు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దళారులకు పొగాకు విక్రయించవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టీఓ సిద్ధరాజు, ఐటీసీ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, ఐటీసీ ప్రతినిధి వెంకట్రావు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



